www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 25, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 282 | పేజీలు: 08 | వెల: 5/

## భారీ వర్షాలు... కలెక్టర్లూ అప్రమత్తంగా ఉండండి



- ఢిల్లీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి గురువారం సీఎంవో అధికారు లతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నం దున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉదృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షిం చాలని సూచించారు.

## దేశానికి దిశచూపేలా తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్



న్యూఢిల్లీ,జూలై24(వార్త వేదిక సూర్య): స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్

మిగతా 2లో..

## సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల

# సర్వే దేశానికి రోల్‌మోడల్

- మా వద్ద 88 కోట్ల పేజీల డాటా ఉంది
- సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే రేర్ సర్వే
- మా సర్వే దేశానికి రోల్ మోడల్
- సోనియా గాంధీ నాకు రాసిన లేఖ నోబెల్... జీవితకాల సాఫల్య పురస్కారం
- నరేంద్ర మోదీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ
- SEEEPC సర్వే ప్రజంటేషన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- సోనియా ఇచ్చిన రాష్ట్రంలో రాహుల్ హామీని అమలు చేశామని వ్యాఖ్య
- తన అంచనాలకు మించి రేవంత్ రెడ్డి బృందం పని చేసిందని రాహుల్ గాంధీ ప్రశంసలు



న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికి తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికి రోల్‌మోడల్ అని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సమగ్ర వివరాలతో క్షుణ్ణంగా చేపట్టిన సర్వేకు సంబంధించి 88 కోట్లపేజీల డాటా తమ వద్ద ఉందని సీఎం తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (SEEEPC) చేపట్టిన తీరు.. ఆ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ఆమోదించిన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదానికి ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, ఫిబ్రవరి 4వ తేదీతో సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 5వ తేదీనాటికి ఏడాది కాలంలో ఆ మొత్తాన్ని పూర్తి చేశామని సీఎం తెలిపారు. అందుకే ఫిబ్రవరి 4ను తెలంగాణలో సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటు న్నామని సీఎం వెల్లడించారు.

కులగణన చేపట్టే సమయంలో అనేక మంది అగ్ర కులాల నాయకులు తన వద్దకు వచ్చి అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తం చేశారని... కాలనుగుణంగా మార్పులకు అవకాశం ఇవ్వాలని వారికి సూచించినట్లు

మిగతా 2లో..



## కెటిఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్

హైదరాబాద్,జూలై24(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లాలో భారీ వర్షాలు

- బొగత జలపాతం వద్ద ముంచెత్తుతున్న వరద
- పర్యాటకులు రాకుండా అధికారుల ఆంక్షల కొనసాగింపు

ములుగు,జూలై24(వార్త వేదిక సూర్య): ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో.. బొగత జలపాతం కనువిందు చేస్తోంది. అయితే.. బొగత జలపాతం ఉన్న ములుగు అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలపాత సందర్శన సురక్షితం కాదని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. బొగత జలపాతం దగ్గరకు రావొద్దని సూచించారు. జులై 26 వరకూ బొగత జలపాత సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించారు. బొగత జలపాతం సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించిన అటవీ శాఖ అధికారులు ముత్యాలధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణపురంలో ఉన్న జలపాతాల సందర్శనపై శాశ్వత నిషేధం విధించడం గమనార్హం.బొగత జలపాతం వరంగల్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజేడు మండల పరిధిలో ములుగు పట్టణానికి 90 కిలోమీటర్ల దూరంలో బొగత జలపాతం ఉంది. అయితే.. కాస్త వర్షాలు తగ్గాక జలపాతం అందాలను చూసేందుకు వెళ్లడం మంచిదని అన్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను వాతావరణ శాఖ ఇంకా హై అలర్ట్‌లోనే పెట్టింది. ఆ రెండు జిల్లాల్లో గురువారం కూడా అతిభారీ వర్షాలు కురిసాయి. ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, పరిస్థితులను బట్టి అది రెడ్ అలర్ట్ కిందకూ మారే అవకాశాలూ లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ



లండన్,జూలై24(వార్త వేదిక సూర్య): భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి.

మిగతా 2లో..

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే

# దేశవ్యాప్త ఉద్యమం

- రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం
- రాహుల్‌కు విషయాలన్నీ వివరించాం: మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ,జూలై24(వార్త వేదిక సూర్య): బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం

మిగతా 2లో..



## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ

హైదరాబాద్,జూలై24(వార్త వేదిక సూర్య): శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

మిగతా 2లో..

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

కేటీఆర్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూసుకుంట్ల

చౌటుప్పల్, జూలై 24 (వార్త వేదిక సూర్య): భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సుఖసంతోషాలతో ఇలాంటి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,, ప్రజాక్షేత్రంలో ఉన్నత స్థాయిలో తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ముందుండి నడిపించాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.



## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో పాలు పంచుకోండి

- పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు
- 18 నెలల్లో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టబడులు
- యూఏఈ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



హైదరాబాద్,జూలై24(వార్త వేదిక సూర్య): తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలు పంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా "ఇన్వెస్టోపియా గ్లోబల్" పేరిట నిర్వహించిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024%-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో పాలు పంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు(7.6%) కంటే ఎక్కువ.

దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది" అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్-2 తదితరాలు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ ఫిన్‌టెక్, క్లైమేట్-టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు(జీసీసీ), ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది' అని పేర్కొన్నారు. 'ఈ18 నెలల్లో తెలంగాణ కొత్తగా రూ.3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి యూఏఇ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి' అని తెలిపారు. 'ఇది ఒక పెట్టుబడి సదస్సు మాత్రమే కాదు. పాత స్నేహితుల కలయిక, భవిష్యత్తుకు ఒక లాంచ్‌ప్యాడ్. యూఏఈ లాగే, తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ మొబిలిటీ, పర్యాటకం, వెల్‌నెస్, మెడికల్ తదితర రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ వేదిక ద్వారా మరోసారి యూఏఈ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నా' అని అన్నారు. కార్యక్రమంలో యూఏఈ మినిస్టర్ ఆఫ్ ఎకానమీ, టూరిజం అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, అండర్ సెక్రటరీ ఆఫ్ ది యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మహ్మద్ అల్వాహీ, యూఏఇ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలిద్ హారేబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా సీఈవో డా.జీన్ ఫారెస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికి రోల్‌మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏళ్ల పాటు పోరాటాలు జరిగాయని, అనేక మంది అమరుల య్యారని.. కానీ 2009, డిసెంబరు 9న ప్రకటన చేయడంతో పాటు తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల కలను సోనియా గాంధీ నెరవేర్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే తెలంగాణలో కుల గణనపై రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని సీఎం పేర్కొన్నారు.

బీజేపీ నాయకులు చెప్పినవి ఏవీ చేయరని, అందుకు విరుద్ధంగా గాంధీ కుటుంబం చెప్పిన ప్రతి మాటను నిలుపుకుంటుందని చెప్పారు... కుల గణనకు సంబంధించి తమ ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించిందని, సర్వే సమయంలో అందుబాటులో లేనివారికి ఆన్‌లైన్ ద్వారా, టోల్ ఫ్రీ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారని సీఎం తెలిపారు. సర్వేలో 3.9 శాతం మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారని... ఇది తెలంగాణలో సరికొత్త పరిణామమని సీఎం చెప్పారు. అదే సమయంలో వీరంతా ఎవరని సర్వే చేసిన వారు... స్వతంత్ర నిపుణుల బృందం పరిశీలించగా వాళ్లంతా ఇంగ్లీష్ విద్యను అభ్యసించిన ఉన్నత విద్యావంతులన్నారు. సర్వే ప్రకారం తాము స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్య, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.

బీజేపీ తొలి నుంచి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని సీఎం విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ అన్నారు. తాము కుల గణన చేపట్టమని రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్లో చెప్పారని సీఎం గుర్తు చేశారు. రైతుల నల్ల చట్టాల విషయంలో రాహుల్ గాంధీ గళం విప్పిన తర్వాత మోదీ వాటిని రద్దు చేసి క్షమాపణ చెప్పారని, ఇప్పుడు రాహుల్ గాంధీ మాట మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన తర్వాత కేంద్రం కుల గణనకు అంగీకరించిందని, ఇదంతా రాహుల్ గాంధీ ఘనతేనని సీఎం అన్నారు.

తాము చేపట్టిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని, ఇది తెలంగాణ మోడల్ అని, నేను దీనిని రేర్ (RARE) మోడల్ అంటున్నానని, RARE అంటే ఏమిటో నేను త్వరలో వివరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు తమ ప్రభుత్వం కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, ఇక వాటిని లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో పోరాడాలని ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాను, తన మంత్రులు, శాసనసభ్యులతో జంతర్‌మంతర్లో పోరాడతానని, మీరు పార్లమెంట్‌లో పోరాడాలని సీఎం కోరారు.

కుల సర్వే, బీసీ బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ సోనియా గాంధీ స్వహస్తాలతో లేఖ రాశారని.. ఆ లేఖ తనకు నోబెల్, ఆస్కార్, జీవితకాల సాఫల్య పురస్కారం (లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్) అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ స్థానంలో ఉన్నా లేకున్నా ఆ లేఖ తనకు ప్రత్యేకంగా మిగిలిపోతుందని సీఎం పేర్కొన్నారు.

### - తెలంగాణ కులగణన దేశానికి మైలు రాయి: రాహుల్ గాంధీ

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశానికి ఒక మైలురాయి వంటిదని లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. కుల గణన విషయంలో రేవంత్ రెడ్డి, ఆయన బృందం తన అంచనాలకు మించి పని చేసిందని రాహుల్ గాంధీ ప్రశంసించారు. కుల గణన అంతతేలికైన అంశం కాదని, తెలంగాణలో కుల గణనకు ప్రోత్సహించి నప్పుడు... సీఎం రేవంత్ రెడ్డికి ఈ అంశం కష్టమని భావించానన్నారు.

ముఖ్యమంత్రి సామాజిక వర్గం కూడా సర్వేకు అంగీకరించకపోయి ఉండవచ్చుననుకున్నానని, కానీ రేవంత్ రెడ్డి మనస్ఫూర్తిగా, సమర్థంగా సర్వే చేశారని తెలిపారు. తెలంగాణలో తలుపులు మూసిన పరిపాలన గదుల నుంచి కుల గణన చేయలేదని, అన్ని సామాజిక వర్గాలకు చెందిన లక్షలాది మంది తెలంగాణ ప్రజలు ఈ సర్వేలో పాల్గొనేందుకు తలుపులు తెరిచారన్నారు.




1950, 60, 70 దశకాల్లో అధికారం, శక్తి ఎక్కడి నుంచి వస్తుందని ప్రపంచ దేశాలను ప్రశ్నిస్తే... ఆయిల్ అనే సమాధానం వచ్చేదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ కాలం ఆధిపత్యం, అధికారం, శక్తి డాటా (సమాచారం) అని చెబుతారని, అలాంటి 21 వ శతాబ్దానికి కావాల్సిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తెలంగాణ ప్రభుత్వం దగ్గర ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ డాటాతో గ్రామీణ, జిల్లా స్థాయిల్లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఆరోగ్యం..ఇలా ఏరంగాల్లోనైనా అభివృద్ధి ఫలాలు అందించవచ్చునన్నారు. ఇలాంటి లక్షిత అభివృద్ధి అందించే అవకాశం దేశంలో తెలంగాణకు తప్ప మరే రాష్ట్రానికి లేదని సగర్వంగా చెబుతున్నానని రాహుల్ అన్నారు. ప్రజలకు మేలు చేసే ఈ సర్వేను బీజేపీ వ్యతిరేకిస్తుందని, ఆ పార్టీ విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశాభివృద్ధికి డబ్బు, భూములు కాదని, ఇంగ్లీష్ విద్యనే మార్గమని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ కుల గణనలో ఈ విషయం స్పష్టంగా వెల్లడైందన్నారు. ఈ సర్వేకు ముందు భూములే విలువైనవని తాను అనుకునేవాడినని, కానీ ఇంగ్లీష్ ప్రాధాన్యమైన అంశంపై కుల గణన నిపుణుల కమిటీ చెప్పినప్పుడు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇంగ్లీష్ అవసరం ఉన్నా హిందీ, ఇతర ప్రాంతీయ భాషలు అక్కర్లేదని తాను చెప్పడం లేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

ఏ బీజేపీ నేతను ప్రశ్నించినా ఇంగ్లీష్ వద్దంటారని, వారి పిల్లలు ఏ స్కూల్, కాలేజీలో చదువుతున్నారని ప్రశ్నిస్తే మాత్రం ఇంగ్లీష్ మీడియం అనే సమాధానమే వస్తుందన్నారు. మరి ఆ అవకాశాన్ని దేశంలోని వెనకబడినవర్గాలైన ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు ఇవ్వరని బీజేపీ నేతలను రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

కుల గణన, ఓబీసీలకు రిజర్వేషన్లు తనకు, సీఎం రేవంత్ రెడ్డికి జాబ్ అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఆ డేటాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని తాము నిరతంతరం ఆలోచి స్తుంటే, తెలంగాణలో సాగుతున్న ఆలోచనలను అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు.

తెలంగాణ ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల గోడను బద్దలు కొడుతూ కేంద్రానికి పంపిన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని రాహుల్ అన్నారు. ఈ అంశంపై పార్లమెంట్ వేదికగా పోరాడడమే ప్రస్తుతం మన ముందున్న లక్ష్యమని ఎంపీలను ఉద్దేశించి రాహుల్ గాంధీ అన్నారు.

### దేశానికి తెలంగాణ సర్వే దిశానిర్దేశం: మల్లికార్జున ఖర్గే

తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన దేశానికి దిశానిర్దేశం చేసిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రశంసించారు. కుల గణన చేపట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా ఆయన అభివర్ణించారు. భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణలో కుల గణనను ప్రోత్సహించిన లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని ప్రత్యేకంగా ప్రశంసించారు.

కుల గణన అంశాన్ని లేవనెత్తడమే కాకుండా, 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్'నినాదంతో రాజ్యాంగాన్ని కాపాడటానికి రాహుల్ కారణమని అన్నారు. రాహుల్ గాంధీ ఒత్తిడితోనే ప్రధానమంత్రి మోదీ దేశ వ్యాప్త జన గణనలో కుల గణనను చేస్తామని దిగిరాక తప్పలేదన్నారు.

ఏఐసీసీ కార్యాలయంలో సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షుడు కార్యక్రమ సంధానకర్తగా వ్యవహరించారు. సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అగ్ర నేతలు దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, స్వతంత్ర నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తదితరులు ఖర్గే నివాసంలో గురువారం ఉదయం భేటీ అయ్యారు. SEEEPC సర్వే ప్రక్రియ, శాసనసభలో బిల్లుల ఆమోదం, పార్లమెంట్‌లో వాటి ఆమోదంపై చర్చించారు.

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి.

ఇది విస్తరణ వాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు.

స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరు నవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే
# దేశవ్యాప్త ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్దంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు.

మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## దేశానికి దిశచూపేలా తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగాదప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




# పెండింగ్‌లో ఉన్న డీఏ, పిఆర్సిలను వెంటనే ప్రకటించాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ డిమాండ్

దేవరకొండ, జూలై 24 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి లోని వివిధ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెరిగిన ధరలకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలుగా ప్రకటనకు నోచుకోని పిఆర్సీను వెంటనే ప్రకటించాలని, టి పి యు ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు ప్రధానోపాధ్యాయల ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు పే స్కేల్ వర్తింపజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొమిర సైదులు , బద్దెల అంజయ్య, జిల్లా బాధ్యులు కల్లాల సంతోష్ రెడ్డి, లెండాల వినోద్ ,వరలక్ష్మి, జ్యోతి, సరస్వతి, పరమేష్, రామలింగయ్య, శ్రీధర్, గీతాంజలి, శ్రీకాంత్ రెడ్డి, అంకం శ్రీనివాస్, దాసోజు గణేష్, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పీఏ పల్లి మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూలై 24 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భవిష్యత్ నాయకుడు కేటిఆర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలుగూరి వల్లపు రెడ్డి అన్నారు. పీఏ పల్లి, గుడిపల్లి మండల కేంద్రాలలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమా




నికి ముఖ్య అతిథులు మండల పార్టీ అధ్యక్షులు ఎల్గూరి వల్లపరెడ్డి విచ్చేసి కేకు కటింగ్ చేసి కేటిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన కల్వకుంట్ల తారక రామారావు నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని మండల నాయకుల కార్యకర్తల తరఫున కోరుకున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మునగాల అంజిరెడ్డి , మాజీ ఎంపీపీ అర్వపెల్లి సరిత నరసింహ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, రామావత్ హరి, రమావత్ రవి, ఎర్ర యాదగిరి, గోలి గిరి, ఆర్ వెంకన్న, మునగాల కృష్ణారెడ్డి, దామోదర్, చిలుముల అనిల్ కుమార్, గోర్ల వెంకటయ్య, బాష్పాక రవి, మారుపాక జగన్,పేర్ల రవి, బొల్లి గోర్ల పృధ్వి రాజ్, బాలేష్, నారాయణదాసు వెంకన్న, పల్లేటి అనిల్, కలకొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు



ఎల్ బి నగర్,జూలై 24(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

కోరుట్ల, జూలై 24(వార్త వేదిక సూర్య): కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ కోరుట్ల మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ఎల్లప్పుడూ పేద ప్రజల గురించి ఆలోచించే నాయకుడు, పార్టీ కార్యకర్తలను, యువకులను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు అతని గురించి ఎంత చెప్పుకున్న తక్కువే అతనే నిజమైన



నాయకుడని బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు, తెలంగాణ డైనమిక్ లీడర్ కేటీఆర్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో కోరుట్ల బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షులు చీటి వెంకట్ రావు , మైనార్టీ అధ్యక్షులు ఫహీం, తాజా మాజీ సర్పంచులు కేతి రెడ్డి భాస్కర్, అంజయ్య వనతడుపుల,, సందయ్య నరేష్,సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్‌లు ముజఫర్ అహ్మద్, పేర్ల సత్యం, యువ నాయకులు రాజకుమార్, పొట్ట సురేందర్ గంగాధర్, అర్బాజ్ , గెల్ల శ్రీను , విజయ్ శేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వాణపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైంటైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలతో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

### కేటీఆర్ ఆరోగ్య సుఖశాంతుల కోసం పూజలు, అన్నప్రసాద వితరణ

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 24(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ బాలాజీ నగర్లో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ పురోహితులు కేటీఆర్ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని, ప్రజాసేవలో చురుకుగా కొనసాగాలని ప్రార్థనలు చేశారు.



అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమా నులు కలసి కేటీఆర్ పుట్టినరోజును సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఆహ్లాదకరంగా జరిగింది. ఈ వేడుకల అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పార్టీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామ కాలనీలో కెనరా బ్యాంక్ సమీపంలో మహిళా శక్తి కార్యక్రమం

### ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక ఎదుగుదల

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 24(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో జూలై 23న కెనరా బ్యాంక్ సమీపంలో " ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ ఆదేశాలు మరియు మెప్మా డైరెక్టర్ సూచనల మేరకు ఈ కార్యక్రమం



చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు 25 దుకాణాలు ఏర్పాటు చేసి వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు, విక్రయించారు. ఇందులో అల్లికలు, హోం మేడ్ ఫుడ్స్, న్యాచురల్ కోకోనట్ ఆయిల్ వంటి ఆరోగ్య ప్రాధాన్య ఉన్న ఉత్పత్తులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్గనైజర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి 100 రోజుల కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం తరపున మహిళలకు రుణాల లభ్యతను మెప్మా ద్వారా అందిస్తున్నాం అని తెలిపారు. డ్వాక్రా సంఘాల సహకారంతో ఫుడ్ ఫెస్టివల్ కూడా నిర్వహించబడింది. మహిళలందరూ స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇస్తూ చక్కటి ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆశాడ అమావాస్య సందర్భంగా బంగారు పోచమ్మ ఆలయంలో అన్నదానం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 24(వార్త వేదికసూర్య):** ఆశాడ మాసం అమావాస్య సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ



విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డా. విద్యాసాగర్ ముఖ్య అతిధులుగా హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వనబోజనాల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎడ్లకాడి బాబురావు, లతా దంపతులు నిర్వహించారు. ఉపకులపతికి ఆలయం అభివృద్ధికి సంబంధించి వినతిపత్రాన్ని ఆలయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం, చంద్రశేఖర్, లేవిరాజ్, సుమన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ యాదవ్, జయరాం, రాజు, కొలమీద యాదయ్య, మంగలారం శ్రీనివాస్, ఆగపల్లి నర్సింహా, గౌతమ్, నాని, ఉపేందర్, జనార్దన్, అనిల్ కుమార్, ప్రసాద్, సరస్వతి, సునంద, శారద, సక్కు భాయి, అనురాధ, జ్యోతి, హేమలత, అమృత, మీనా పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి,జూలై 24(వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి విశేషమైన ప్రగతిని తీసుకువచ్చిందని ప్రశంసించారు. గ్రామీణాభివృద్ధి, యువత ఆకాంక్షలకు న్యాయం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు.వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ దోమడుగుశంకర్, శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వినోద్, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, యాదిరెడ్డి, గోపాల్, మహేష్, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, పద్మారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, భార్గవ్ చారి, పలువురు మాజీప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్

**కోరుట్ల, జూలై 24(వార్త వేదిక సూర్య):** కోరుట్ల నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. కోరుట్ల నియోజకవర్గంలోని చెడిపోయిన రోడ్లు, మురికి కాలువలు, కల్లూరు వాగు,కోరుట్ల సంఘం వాగు యామాపూర్, ఫకీర్ కొండాపూర్ వాగులపై వెంటనే బ్రిడ్జిలు నిర్మాణం పనులను చేపట్టాలని అలాగే ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి చెరుకు రైతులను ఆదుకోవాలని నియోజకవర్గంలో ప్రతి పౌరుడు చెట్లు నాటాలని పచ్చదనం పరిశుభ్రత కాపాడాలని నియోజకవర్గంలోని అర్హులందరికి రేషన్ కార్డ్ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నియోజకవర్గంలో ఉర్దూ మీడియం స్కూల్స్ అభివృద్ధి చేయాలని కోరుట్ల నియోజకవర్గంలో ప్రధాన రహదారులపై పలుచోట్ల మూలమలుపులో ప్రమాదకరంగా ఉన్నాయని వాహనదారులను అప్రమత్తం చేసేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుట్ల వినాయక విగ్రహాల తయారీ కేంద్రాల వద్ద ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటించాలని నియోజవర్గంలోని వరద కాలువకు వెంటనే నీరు విడుదల చేసి



రైతులను ఆదుకోవాలని కోరుట్ల మద్దుల చెరువును మరో ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాలని కోరుట్ల తాహసిల్దార్ కార్యాలయ భవనం పిల్లర్ల దశలో నిలిచిన భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా చేయాలని ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి,జిల్లా కలెక్టర్, స్పందించి వేంటనే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరినారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు రాజ గణేష్, పాతర్ల విజయ్, ఎండి రఫీఉద్దీన్, మహాదేవ్, బాలే మారుతి, ఎనుగందుల శ్రీనివాస్, ఎండి షాదుల్లా, చందు, మాధవరెడ్డి, రాజేందర్ తెలుగు యువత నాయకులు నదీమ్, సిద్దు, సందీప్, ఆసిఫ్,తెలుగు మహిళ నాయకురాలు కే దివ్య, జ్యోతి, పద్మ, మాల శ్రీ, శాంత,అంజలి, విజయ, కళ్యాణి, లీల,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర బైక్ దొంగలు అరెస్టు

**ఎల్ బి నగర్, జూలై 24(వార్త వేదిక సూర్య):** అంతరాష్ట్ర బైక్ దొంగల ముఠాను ఎల్బీనగర్ పోలీసులు పట్టుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేసారు. వారి వద్దనుండి 9 రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లు, 1 యునికార్న్,1 పల్సర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సిఐ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన షేక్ అక్రమ్ (36) హైదరాబాద్ లోని బోడ్డుప్పల్ లో ఉంటూ ర్యాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఏపీ లోని కోనసీమ అంబేద్కర్ జిల్లా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన ఈడిగ దుర్గాగంగాధర్ (31) తాపీ పని చేస్తున్నాడు. ఏపీ లోని పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రావరం మండలం వెలివెన్ను గ్రామానికి చెందిన నీరుకొండ చరణ్ (24) హైదరాబాద్ లోని అడ్డగుట్ట సొసైటీలో ఉంటూ క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. నల్గొండ జిల్లాకు చెందిన షేక్ అక్రమ్ బీటెక్ చదివి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఒక సంవత్సరం పనిచేశాడు. ఆ తర్వాత కొంతకాలం పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశాడు.

అప్పులు తీర్చడానికి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని తన స్నేహితులు గంగాధర్, చరణ్ తో కలిసి ద్విచక్ర వాహనాలను చోరీ చేసి ఇతరులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈక్రమంలో 23వ తేదీన ఎల్బీనగర్ లోని మాల్ మైసమ్మ ఫ్లై ఓవర్ కింద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు.




వీరు అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేర చరిత్ర బయటపడింది. నిందితుల్లో షేక్ అక్రమ్ గతంలో డ్రగ్ కేసులో ఖమ్మం రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ్, గంగాధర్, చరణ్ ను అరెస్టు చేసి వీరి నుంచి మొత్తం 11 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించారు.

## చెన్నూర్ రెవెన్యూ అధికారులపై దాడికి యత్నం

### పోలీసులు స్పందించకపోవడంపై తహసీల్దార్ అసహనం

**చెన్నూరు, జూలై 24(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కులు ప్రయత్నిస్తూ అడ్డుకోబోయిన రెవెన్యూ అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశం అయింది. గత కొద్ది రోజులుగా పట్టణ శివారులోని సర్వే నెం 863లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం అధికారులు ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు పనులను అడ్డుకోవడమే కాకుండా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ అట్టి స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేయడంపై వారం రోజుల క్రితమే చెన్నూరు తహసీల్దార్ పోలీసులకు పిర్యాదు చేసినా పోలీసులు నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు ఆస్నాద్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న ప్రతిపక్ష నేతలు కొందరు రజకులను అడ్డం పెట్టుకొని సాండ్ బజారు ఏర్పాటు పనులను అడ్డుకుంటూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు భారీ కుట్ర పన్నుతుండగా విషయాన్ని గ్రహించిన చెన్నూరు తహసీల్దార్ వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు పిర్యాదు చేయగా, వారు స్పందించని కారణంగా నేడు రెవెన్యూ అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నించారని, చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గోదావరి ఇసుక అందించాలనే లక్ష్యం పోలీసుల నిర్లక్ష్యం కారణంగా నీరు గారుతుందని, ఇప్పటికైనా చెన్నూరు తహసీల్దార్ ఇచ్చిన పిర్యాదుపై



స్థానిక పోలీసులు స్పందించి ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేసి సాండ్ బజారు పనులను అడ్డుకొని అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## చదువుతోనే మహిళల భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి, జూలై 24(వార్త వేదిక సూర్య):** విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు . కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో నే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు . వసతి గృహంలో సౌకర్యాలు ఎలాఉన్నాయి అని విద్యార్థినులను అడిగి



తెలుసుకున్నారు .విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు . సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతిగృహ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి , సంగారెడ్డి తాసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీకీ రంగం సిద్ధం

### - కప్పాటి పాండురంగా రెడ్డి

**మహేశ్వరం, జూలై 24(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల జూలై 25 నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తోన్న వారికి, ఇటీవల తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన అనంతరం 7లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్టుగా ప్రకటించారన్న విషయ తెలిసిందేనని చాలా ఏళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటంతో దీనిపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ జోడించారు. అటు కొత్త



కార్డులు, ఇటు పాత కార్డుల్లో జోడింపుతో పేద కుటుంబాల సభ్యులు భారీ సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులవుతారని,రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు.

కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు వంట గ్యాస్ సిలిండర్ వర్తింపు వంటి అనేక సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరనుంది అని పాండురంగా రెడ్డి అన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల పంపకాలపై అవకతవకలు

### - పేదరికంలో ఉన్నాం మాకెందుకు ఇస్తలేరు

### - ఎంపీడీఓ ను నిలదీసిన పేద కుటుంబాలు

**చెన్నూర్,జూలై 24(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల పంపకాల విషయం కాస్త రచ్చగా మారింది. గురువారం గ్రామానికి వెళ్లిన ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డిని నిండు పేదరికంలో గుడిసెల్లో ఉంటున్న తమకేవి ఇందిరమ్మ ఇండ్లు అంటూ నిలదీశారు. మంచిర్యాల జిల్లా సిర్సా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవలపై గత కొంత కాలంగా ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. అయితే, అనర్హులను లిస్ట్ లో చేర్చారని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి వెళ్లడంతో, పేదలకే లబ్ది చేకూరాలనే ఉద్దేశ్యంతో ప్రొసీడింగ్స్ నిలిపి వేయాలని చెప్పి, రీ వెరిఫికేషన్ చేసి మొదటి విడతలో నిజమైన అర్హులకే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

అయితే, గత ఎంపీడీఓ బదిలీ కావడంతో కొత్తగా వచ్చిన ఎంపీడీఓ గురువారం సిర్సా గ్రామానికి వచ్చారు. లబ్ధిదారుల ఎంపిక లో జరిగిన అవకతవకలపై ముందే వివరించి చెప్పినప్పటికీ, తనకేం తెలియదని చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేయడంతో ఎంపీడీఓపై గ్రామస్తులు మండి పడ్డారు. ఇందిరమ్మ గ్రామ కమిటీ చైర్మన్ గా ఉన్న జనగామ తిరుపతి తనకు తెలీకుండా లిస్ట్ తయారు చేశారని తెలిపారు. భూములు, ఇండ్లు ఉన్నావాల్లనే అర్హులుగా ఎలా గుర్తించారని, కార్యదర్శిపై, గత ఎంపీడీఓ పై ఇండ్ల లిస్ట్ లో పేర్లు రాని పేదలు ఆగ్రహించారు. నిండు పేదరికంలో పూరి గుడిసెల్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నామని అధికారాలకు మా గుడిసెలు మా బాధలు కనిపించట్లేదా అని ఎంపీడీఓ ను నిలదీశారు. దాంతో చేసేదేమీ లేక పలువురి గుడిసెలను పరిశీలించారు. మరికొన్ని ఇండ్లు పరిశీలించాలని కోరగా, ఎంపీడీఓ మెల్లగా జారుకున్నాడని తెలిపారు. గత ఎంపీడీఓ, కార్యదర్శి, కొందరు నాయకులు కలిసి చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని స్పష్టం చేశారు. నిరుపేదలైన అర్హులకే ఇండ్లు ఇవ్వాలని, లేకుంటే నిరసనలు, ధర్నాలు చేస్తామని నిరుపేదలు, స్థానిక నాయకులు హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి, జులై 24 (వార్తావేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రెండవ దశలో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పెద్దగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మండలంలోని జూలూరు గ్రామంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సకాలంలో వైద్యులు అందుబాటులో ఉండాలని ప్రతిరోజు ఎంత మంది రైతులు పశువులను తీసుకొస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సమయానికి వేయించాల్సిన టీకాలు వేయించక రైతులు వానకాలం పంటలతో బిజీగా ఉంటారని ప్రతిరోజు మధ్యాహ్నం వరకు ఆస్పత్రిలో ఉండి రైతులు రాకపోతే సంబంధిత అధికారులు గ్రామాల్లోకి వెళ్లి క్యాంపులు నిర్వహించాలని అన్నారు. పశు వైద్యానికి కావలసిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం లబ్ధిదారుల ఎకౌంట్లో డబ్బులు జమవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కోసం కమిటీలు వేశామని, మేస్త్రీలు ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా కమిటీ ఒక రేటు నిర్ణయించిందని అన్నారు. ఇసుక సిమెంటు స్టీలు ఇటుక తక్కువ రేట్లకు ఇవ్వాలని సంబంధిత అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దశలవారీగా పూర్తయిన ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు తీసి అప్లోడ్ చేయాలని సంబందించిన అధికారులకు తెలిపారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శులు, నాయకులు ఫకీరు నర్సిరెడ్డి , ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.






## గ్రామపంచాయతీకి వీధి దీపాలు అందజేసిన కసిరబోయిన

**వలిగొండ, జులై 24 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామపంచాయతీకి గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త కసిరబోయిన లింగయ్య యాదవ్ 25 వీధి దీపాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, నర్సాయిగూడెం మాజీ సర్పంచి తుమ్మల దామోదర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకా చారి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, ఆవుల స్వామి, బండి రవికుమార్, తుమ్మల మురళి, తుమ్మల సంతోష్, బుర్ర వాసుదే వ్,నిమ్మల రవికుమార్,ఆవుల సత్యన్నారాయణ,ఎలిమినేటి సంతోష్,పిట్టల సుధాకర్, ఆవులఅంజయ్య, కసర బోయిన అంజయ్య, పసుల ఎన్నయ్య, విన్సెంట్, మీసాల మచ్చి, రమేష్ ముదిరాజ్, బోగారం అంజయ్య, దేశపాక అంజయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ

**రామన్నపేట, జులై 24 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట పట్టణ కేంద్రంలో రామన్నపేటను పునర్విభజనలో భాగంగా నియోజకవర్గంగా ప్రకటించేంతవరకు అందరం సంఘటితమై పోరాడి సాధించుకుందామని అన్ని వివరాలతో కూడిన కరపత్రాలను రామన్నపేట నియోజకవర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం షాప్ టు షాప్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు రెబ్బస్ రాములు ,ప్రధాన కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మన రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అవకాశాలు,అర్హతలు ఉన్నాయని, పాత నియోజకవర్గమైనందున పునర్విభజనలో భాగంగా రామన్నపేట కే ఇచ్చే అవకాశం ఉన్నందున మనందరిస్పందనతో కదిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి, మన రామన్నపేటని మనం కాపాడుకుందాం అని, 1952లో ఏర్పడిన రామన్నపేట నియోజవర్గం 2008 వరకు 56 సంవత్సరాలు కొనసాగిందని, 2009లో రద్దయ్యిందని, తెలంగాణ



రాష్ట్రంలో 119 సీట్లకు గాను ఇంకా 34 కొత్త నియోజకవర్గాలు పునర్విభజన లో భాగంగా ఏర్పడతాయని అయితే పాత నియోజవర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. రామన్నపేట కూడా ఇవ్వడానికి అవకాశం ఉన్నందున మరి మన నియోజకవర్గాన్ని మనం కాపాడుకుందామని, ఇంత ముందే వచ్చిన ఆర్డీవో ఆఫీసు , డిఎస్పి ఆఫీసు, మున్సిపాలిటీ వచ్చిన వాటిని కాపాడుకోలేకపోయామని , స్పందించేవారు లేక పోయాయని, రాచకొండ పరిధిలో ఉన్నటువంటి యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం నియోజకవర్గమైతే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని, వ్యాపార లావాదేవీలు కూడా బాగా సాగె అవకాశాలు ఉన్నందున, ప్రజలంతా ఏకమై సకలజనుల మాదిరి మా రామన్నపేట మాకు కావాలని కొట్లాడి సాధించుకుందామని వారు అన్నారు.కరపత్రాలు పంపిణీ చేసిన వారిలో సాధన కమిటి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, వర్కాల గోపాల్, పరిటాల రవి, ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్, ఉపాధ్యక్షులు బందెల అశోక్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, ఎర్ర బిక్షపతి, బాలగోని నరసింహ,నర్సింహ్మా చారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి విరాళం అందజేత

**వలిగొండ, జులై 24 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామ మధిర అప్పారెడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి ఆవుల సత్యనారాయణ 5 వేల రూపాయలను విరాళం గురువారం గుడి పునర్మాణ కమిటీకి



అందజేశారు. ఈ సందర్భంగా గుడి పునర్నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్, మాజీ సర్పంచులు తుమ్మల దామోదర్, పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, ఆవుల స్వామి, యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్, తుమ్మల సంతోష్ కుమార్, తుమ్మల మురళి, బండి రవికుమార్, బుర్ర నరసింహ యాదవ్, కాట బాలరాజు, ఆవుల అంజయ్య, పసల ఎన్నయ్య, కోయగూర మధు, ఆవుల అంజయ్య, సుక్క రామచంద్రం, లింగయ్య, బత్తిని వెంకటేష్, మహేష్, కసిరబోయిన నరసింహ, ఎలిమినేటి సంతోష్, ఎలిమినేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







# మార్నింగ్ వాక్‌లో పలకరింపులు,పరామర్శలు,పనుల పరిశీలన..

- మీకు అన్యాయం జరిగితే జవాబుదారీతనం నాది..
- ఏ పార్టీ లేదు న్యాయం,ధర్మం ఎక్కడ ఉంటే రాజగోపాల్ రెడ్డి అక్కడ ఉంటాడు..
- పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు అండగా ఉంటా
- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది
- తండాల్లో మార్నింగ్ వాక్‌లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జులై 24 (వార్త వేదిక సూర్య):** మండలంలోని డాకు తండా,రాధానగర్ తండా,పోర్లగడ్డ తండాలో ఉదయం మార్నింగ్ వాక్ చేసుకుంటూ తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రదానంగా తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు,రోడ్ నెట్వర్క్ సమస్యలు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు తండా వాసులు అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే



బాధ్యత నాదని,గిరిజన తండాల్లో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని త్వరలోనే అన్ని తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేయిస్తానన్నారు..
కొడుకులకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉంటే గత ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేదు..ఈ ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తల్లిదండ్రులకు పెన్షన్లు ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడతాన



న్నారు.. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిడేషన్ సెంటర్ ను ప్రభుత్వంతోనైన లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గట్టుప్పల, జులై 24 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ తెలంగాణ ఐటీ శాఖ



మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకై కెసిఆర్ పోరాడుతున్న సమయంలో కెసిఆర్ కు అండగా ఉంటూ అనేక పోరాటాలలో పాల్గొని రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి శాఖ మంత్రిగా ఉంటూ రాష్ట్రానికి ఎన్నో ఐటీ పరిశ్రమలను తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు.

అలాగే తెలంగాణ రాష్ట్రానికి పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ గారికి అండగా ఉంటూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందించడంలో కేటీఆర్ గారు కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చెందుతు ందని ఈ కార్యక్రమంలో తెరట్టుపల్లి మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్, పోరెడ్డి ముత్తిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి చంద్రయ్య, పున్న కిషోర్, చిలుకూరి అంజయ్య, కర్నాటి అబ్బయ్య,దోర్నాల అమరెందర్, కర్నాటి వెంకటేశం, తిరాందాసు ఆనంద్, నారని జగన్, చేరుపల్లి కృష్ణ, బొల్లెపల్లి వెంకటేశం చెరుపల్లి నగేష్, నెలాంటి వెంకటేశం, గంజి కృష్ణయ్య,జెల్ల అంజయ్య, మాధగని సందీప్, భీమగోని యాదయ్య, పున్న శేఖర్,మండలి కృష్ణ, జూలూరి పురుషోత్తం, దుబ్బాక మల్లేశం, పున్న ఆనంద్, మాధగని వెంకటేశం గౌడ్,గజవెల్లి లక్ష్మయ్య ,బోట్ల సుప్రీం,ఫిషికే రాంబాబు, పగిల్లా హనుమంతు చిలువెరూ అయోధ్య,నిల నర్సింహ, పెదగని నాగరాజు,బొల్లెపల్లి శివ, స్వామి తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన వాకిటి

**వలిగొండ, జులై 24 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామం మధిర అప్పా రెడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 75,116 వేల రూపాయల విరాళాన్ని శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి దేవాలయ పునర్నిర్మాణ కమిటీకి గురువారం విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ



శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త కొడితల కర్ణాకర్, మహిపాల్ రెడ్డి, పోలెపాక నరసింహ, కొప్పుల బాలరాజు, రెబ్బాస్ సత్తయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, చిలకమర్రి శ్రీనివాసాచారి, గాదె లింగయ్య, సుక్క శ్రీకాంత్, పెద్దిటి సత్తిరెడ్డి, మంజుల, జినుకల బాలరాజు, బాల నరసింహ, నరసింహ, రామ్ చంద్రం, రాజు, మహేష్, శ్రీకర్, సాయి, శివ, స్వామి, యాదయ్య, వెంకట్, మత్స్యగిరి, ఐలయ్య, శంకరయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జులై 24 (వార్తావేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో బి ఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యం న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, కార్యదర్శి సీత శ్రవణ్, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్ , చిలువేరు బాల నరసింహ, పగిళ్ల సుధాకర్ రెడ్డి , ముత్యాల మహిపాల్ రెడ్డి, పర్నె మల్లారెడ్డి , సామల మల్లారెడ్డి , నోముల మాధవరెడ్డి, కుడికాల బలరాం, పర్వతం అశోక్, చే రాల చిన్న నరసింహ, కిరణ్, కొమ్ము శ్యామ్, జాంగిర్, అంజయ్య, సత్తయ్య, మక్బూల్, చిలువేరు శేఖర్, దశరథ జె న్నయ్య, కర్నాటి అంజమ్మ, రాజమణి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 24/07/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 9,38,408/-**

**శ్రీ స్వామి వారికి 150 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 7,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 35,800/- |
| కైంకర్యములు | - | 600/- |
| సుప్రభాతం | - | 5,100/- |
| బ్రేక్ దర్శనం | - | 83,400/- |
| వ్రతాలు | - | 3,200/- |
| వాహన పూజలు | - | 1,400/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 5,400/- |
| పాతగుట్ట | - | 6,900/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,43,000/- |
| యాదఋషి నిలయం | - | 22,912/- |
| సువర్ణ పుష్పార్చన | - | 33,716/- |
| శివాలయం | - | 10,600/- |
| శాశ్వత పూజలు | - | 35,000/- |
| పుష్కరిణి | - | 450/- |
| ప్రసాదవిక్రయం | - | 4,13,550/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 6,580/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| లీజస్ | - | 3,000/- |
| ఇతరములు | - | ----- |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు శివరాత్రి మత్స్యగిరి

**మోటకొండూరు, జులై 24 (వార్తావేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మోటకొండూరు మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సొసైటీలకు వడ్డీ లేని రుణాలు అందించాలి

### యాదాద్రి జిల్లా ఫిషరీస్ మహిళా చైర్మన్ బోయిని ఝాన్సీ ముదిరాజ్

**మోటకొండూరు, జులై 24 (వార్తావేదిక సూర్య):**
మహిళా సొసైటీలకు వడ్డీ లేని రుణాలు అందించాలని యాదాద్రి జిల్లా ఫిషరీస్ మహిళా చైర్మన్ బోయిని ఝాన్సీ ముదిరాజ్ అన్నారు. మాసబ్ ట్యాంకులో మత్స్యశాఖ కమిషనర్ నూతనంగా వచ్చిన కమిషనర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో ఉన్న సమస్యలను చెప్పి అలాగే పెండింగ్లో ఉన్న సొసైటీలు చేయాలని మండలానికి ఒక మార్కెట్ ఏర్పాటు చేయాలని వారిని కోరినట్లు తెలిపారు .



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మోటకొండూరు,జులై 24 (వార్తావేదిక సూర్య):** మోటకొండూరు మండల కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆలేరు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోట్ల నరసింహ, బిఆర్ఎస్



యువజన భాగం బొట్ల మహేష్, ఆలేరు యువజన విభాగం ఉపాధ్యక్షులు బోట్ల పాండు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బల్దా ఐలయ్య, బోలగానిలక్ష్మీనారాయణ, యువజన నాయకులు దడిగ మధు,బోట్ల ప్రశాంత్ ,వంగపెల్లి సురేష్, కొల్లూరి నర్సింగ్, బొట్ల సురేష్, జంప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

**మోటకొండూరు, జులై 24 (వార్తావేదిక సూర్య):** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మూటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు యాంటీ డ్రగ్ ,సైబర్ క్రైమ్, చైన్ స్నచింగ్,మూఢ నమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో ఎలాంటి చెడు అలవాట్లకు




గురికాకుండా శ్రద్ధగా చదువుపై ఫోకస్ చేయాలని అన్నారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వాటిపై విద్యార్థులు చిన్నప్పటినుండే అవగాహన కలిగించుకొని వాటి బారిన పడకుండా ఉంటూ తమ మిత్రులకి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఏంఈవో రఘురాంరెడ్డి ,ఏఎస్ఐ మల్లేష్ ,కానిస్టేబుల్ మధు, జాన్ రెడ్డి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు

**నాంపల్లి, జులై 24 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ , మాజీ మంత్రి వర్యులు కెటీఆర్ గారి జన్మదినం సందర్భంగా నాంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, యంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు పార్టీ కార్యకర్తలు, కెటీఆర్ గారి అభిమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### తన కూతురు చింతపండు సక్పాల్ పటేల్ 7వ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు షూస్ పంపిణీ

### బిసి పొలిటికల్ జేఏసి కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ,జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ

**మోటకొండూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):**
కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం రోజున వారి కూతురు చింతపండు సక్పాల్ పటేల్ 7వ జన్మదినం సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు షూస్ పంపిణీ చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నానని నా బిడ్డ తొడుక్కునే బాటా కంపెనీ షూస్ ప్రతి విద్యార్థికి ఇవ్వాలని నిర్ణయానికి వచ్చానని అన్నారు. ప్రతి ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ స్థాయిలో యూనిఫాం ఉండాలని ప్రైవేట్ విద్యా వ్యవస్థ ద్వారా విద్యార్థుల భవిష్యత్ మారదని ప్రభుత్వ బడుల్లో



చదివిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులతో కార్పోరేట్ ఉపాధ్యాయులు పోటీ పడలేరని గుర్తు చేశారు. అదేవిధంగా క్రీడా విధానంలో ప్రభుత్వ పాఠశాలలో అద్భుతంగా ఉంటాయని విద్యార్థులను రాష్ట్రానికి దేశానికి విద్యావిధానాన్ని అందించేవిదంగా ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం తమ సాయ శక్తులా ముందుకు సాగుతానని వారి కి అయ్యే ఖర్చులను తానే




భరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి కో ఆర్డినేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ,జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి రఘురామ్ రెడ్డి, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ముత్తిరెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు ఎం డి గఫార్, జూనియర్ కాలేజి లెక్చరర్ గాజుల రమేష్, సిద్దగౌని సుదర్శన్, ఉపాధ్యాయురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక అమరుల స్మారకార్థం మెగా రక్తదాన శిబిరం...

### - ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కుంభం, ఏసీపీ మధుసూదన్ రెడ్డి.

### - రక్తదానం ప్రాణదానంతో సమానం

### చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి.

**సంస్థాన్ నారాయణపురం, జులై 24 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని పుట్టపాక గ్రామంలో పుట్టపాక అమరవీరులు కామ్రేడ్ మర్రి నర్సిరెడ్డి , సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, బచ్చయ్యల 26వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ ఐ ఆద్వర్యంలో ఎం ఎన్ ఆర్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో గ్రామానికి చెందిన 58 మంది యువకులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, నల్గొండ DCCB చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుంభం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లో కన్నా గొప్పదానం అని అన్నారు, రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణం ఇవ్వటంతో సమానమని, ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ ఐ కమిటీలను, ఎం ఎన్ ఆర్ ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా






అభినందించారు. గ్రామంలో అనేక స్వచ్చంధ కార్యక్రమాలను, గత ఏడు సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడం అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేదలకు, ఇతర రోడ్డు యాక్సిడెంట్ల వంటి ఆపద సమయంలో అవసరమైన వ్యక్తులకు రక్తం అంద చేయొచ్చు అన్నారు. ఆరోగ్యమైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తం ఇవ్వొచ్చు అని, రక్తం ఇచ్చిన వ్యక్తులకు కూడా కొన్ని రోజులలో కొత్త రక్తం వచ్చి ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. యువకులు విధిగా రక్తదానం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామీణ ప్రాంత యువకులు కూడా రక్తదానానికి ముందుకు రావడం, ప్రతి సంవత్సరం దాదాపు 50 యూనిట్ల కి పైగా అంద చేయడం హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రక్తాన్ని నల్గొండ కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ కు అందచేశారు. రక్తదానం లో పాల్గొన్న యువకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. ఈ విషయంలో పుట్టపాక గ్రామ యువత అందరికి ఆదర్శమని వీరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, cpm సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య, పిట్ట రాములు, ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ ఐ నాయకులు దొంతగాని అమరెందర్, కొత్త శ్రీకాంత్, గాజుల మహేష్ , బోయినీ మల్లేశ్, జోకు మహేష్, నడికుడి నరసింహ,నాగరాజు, పానుగుల శంకరయ్య,ముంత సాయి, వంగూరి సాయి కిరణ్, సాయి కృష్ణ, కర్నాటి నరేష్, కిరణ్, శ్రవణ్, ఐతరాజు లింగస్వామి, ముంత శ్రీశైలం, పంకర్ల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

### రాష్ట్ర తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సుర్వి యాదయ్య గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జులై 24 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలం లో దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయం దగ్గర మొక్కలు నాటిన అనంతరం ఆందోల్ మైసమ్మ తల్లికి బోనం సమర్పించి పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి చూపించిన యువ నాయకుడు లగచర్ల రైతులకు అండగా ఉండి రైతుల భూముల జోలికొస్తే ఊకునేది లేదని తిరుగుబాటు ఉద్యమం నడిపించిన నాయకుడు హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్ల కులుస్తుంటే ప్రభుత్వాన్ని నిలదీసి పేద ప్రజలకు నేనున్నానని అండగా నాయకుడు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని అనేకసార్లు డిమాండ్ చేసిన నాయకుడు ప్రభుత్వాన్ని 6 గ్యారెంటీలు 420 ప్రభుత్వం అమలు చేయాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న ఇస్తున్న నాయకుడు అమలు చేయాలని



ప్రశ్నిస్తున్న నాయకుడు కేటీఆర్ అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ప్రజల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రానికి రాబోయే కాలానికి ముఖ్యమంత్రి కావాలని ఆందోళన మైసమ్మ తల్లికి బోనం సమర్పించి



ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం అధ్యక్షులు నలపరాజు రమేష్ చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజ్ గుడిమల్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎదగాలంటే విద్యార్థి దశనే కీలకం

### - డిఎస్పీ చిలుకూరు వెంకటేశ్వర్లు

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని, నిరంతర కృషితో ముందుకెళ్లాలని సెంట్రల్ క్రైమ్ హైదరాబాద్ డీస్పీ చిలుకూరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాడు మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ దశ జీవితాన్ని మలుపు తిప్పే కీలక ఘట్టమని ఈ సమయంలో విద్యార్థులు ఉన్నత తమ లక్ష్యాన్ని ఎంచుకుని దానిని చేరుకునే దిశగా కృషి చేస్తే నిర్దేశిత దిశలో పట్టుదలతో ముందుకెళ్తే తప్పక విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత యువతలో మాదకద్రవ్యాల అలవాటుపడి రోజు రోజుకు పెరిగిపోతుండటం తనను ఎంతో కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడి యువత నేరాలకు దిగుతున్నారని...తమజీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చదువు ద్వారా స్వయం ఉద్ధరణ సాధించుకోవాలని పేర్కొన్నారు. సమాజానికి భారం కాకుండా, నలుగురికి ఉపయోగపడే జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కలలను గౌరవించి,వారు గర్వపడేలా విద్యార్థులు తమ లక్ష్య సాధన దిశగా



కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. ప్రభ జస్టిస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కడారు నర్సింహ్మ రెడ్డి కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్. లింగస్వామి, లెక్చరర్లు పి. ఈశ్వరరావు, బి. వెంకట్ రెడ్డి, ఎం. పరశురాములు, ఏ. హరికృష్ణ, సిహెచ్. అంజయ్య, కె. శ్యామ్, సతీష్, బి.నరసింహ, డి.మంజుల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, జులై 24 (వార్తావేదిక సూర్య):**
రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేదల పెన్నిధి



మాజీ ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణాకసంచ కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,ఎస్కే చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,వివిధ గ్రామాల అధ్యక్షులు గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి, నాయకులు బండ ఉపేందర్ రెడ్డి ,బొడ్డు అల్లయ్య ,కేస వీరస్వామి, ముప్పిడి దయాకర్ ,జెట్టి శివ ప్రసాద్, బొడ్డుపల్లి రాజు ,కంచి నరసింహ ,ఎడ్ల రామచంద్రారెడ్డి ,మోటి రవీందర్, జాల అమరేందర్ రెడ్డి ,బొలుగుల కృష్ణ ,ఎండి మోసబ్ ,శివరాత్రి కుమార్, ఎండి అంజద్, కడారి శివ, వంగాల యాదయ్య, నోముల సైదులు, సింగం మల్లేశం, నల్ల సైదులు ,ఎడ్ల సురేష్, వంగాల సంపత్ ,గట్టు శేఖర్, వంగాల బాబు ,కుక్కు సాయి, మల్లేశం, రాజు, శ్రీకాంత్ శివ ,గణేష్, సాయి సైదులు ,రాము, శంకర్, సత్తయ్య, యాదయ్య, శ్రీను, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు మాతృమూర్తి క్రిస్టమ్మకు ఏసీపి చిలుకూరి వెంకటేశ్వర్లు ఘన నివాళి

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ దశదిన సందర్భంగా మోత్కూరులో ఘనంగా వెంకటేశ్వర్లు నివాసంలో క్రిష్టమ్మ చిత్రపటానికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిసిఎస్) చిలుకూరి వెంకటేశ్వర్లు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి నరసింహ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎన్ చారి, కడారు నరసింహ రెడ్డి, జహంగీర్, ఐలయ్య, ధబ్బేటి సోంబాబు, ఆకవరం శ్రీనివాస చారి, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ జంగారెడ్డి పిసాటి, ఉప్పు సత్యనారాయణ, దయాసాగర్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు సూరారం శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టులు పైళ్ళ విటల్ రెడ్డి, పరమేష్, ఎర్ర యాకన్న, సీనియర్ జర్నలిస్ట్ జాషువా, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-యువతకు మార్గనిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్**
**-తెలంగాణ ఐటి కి బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్**
**-యువతకు మార్గ నిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్**
**-అభివృద్ధిలో రాష్టానికి వన్నె తెస్తు దేశంలో అగ్రస్థానంలో రాష్ట్రం రాజకీయ దురంధరుడు కేటిఆర్**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూలై 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఐటీ కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు గురువారం దేవరకొండ పట్టణంలో బస్ స్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండ నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు లక్ష్యంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని వదిలి,రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్నా గొప్ప నాయకుడు కేటీఆర్ అని ఆయన అన్నారు. ఆ రోజు రామాయణంలో



రాముడు ఏ విధంగా లోకకళ్యాణం కోసం పరిపాలన చేశారో కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ రాష్ట్రంలో రామ రాజ్యం స్థాపన కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఏ ఆశయంతో నైతే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందో ఆ ఆశయ సాధన కోసం తండ్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో అపర చాణక్యుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపిన యువ నాయకుడు కేటీఆర్ అన్నారు. నడక నడవడికలో మాటలో మంచితనం మచ్చలేని నాయకుడు కేటీఆర్ అని కితాబు ఇచ్చారు. ఉన్నత విద్యలు అభ్యసించి లక్షల్లో వేతనం ఉన్నా ఉద్యోగం వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి అడుగు పెట్టారు అని అన్నారు. భవిష్యత్తులో కేటీఆర్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా నేడు రాష్ట్రంలో ఎదిగిందన్నారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు టీ వీ ఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, దండేకర్ ప్రసాద్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కేతావత్ రవీందర్, కేతవత్ శంకర్, రమావత్ రమేష్, రమావాత్ తులిసీరాం,జనీబాబా, మకాం చంద్రమౌళి,రేపాని ఇద్దయ్య,పాత్లవత్ దశ్రు నాయక్,పొట్ట మురళి,పగిడిమర్రి నాగరాజు, నిరంజన్,పాత్లవత్ లక్ష్మణ్, సత్యనారాయణ, కడారీ సైదులు,పొట్ట మదు,జానీ, పగిడిమర్రి సతీష్, శిమర్ల శ్రీను,చాట్ల రాములు,మాడం రాములు,జమీర్ బాబా, వెంకటయ్య, జంగీర్, గండూరి లక్ష్మణ్, ఆడారాపు హరికృష్ణ,కొమ్ము ఉదయ్, గుండాల వెంకట్,ఎర్ర విజయ్, వడత్య గణేష్, జాఫర్,అశోక్, నూనె గోపాల్, జంగయ్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ,జూలై 24 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవ సందర్భంగా నల్గొండ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నల్గొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తో కలిసి, కంచర్ల కేక్ కట్ చేసి, ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని విజయ పదంలో నడిపించే విధంగా, భగవంతుడు వారికి ఆయురారోగ్య, ఐశ్వర్యాలు కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, నల్లగొండ నియోజకవర్గ ప్రజల పక్షాన,నాయకుల పక్షాన, కార్యకర్తలు అభిమానుల పక్షాన, శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ పాలన లో సస్యశ్యామలమైన తెలంగాణ రాష్ట్రాన్ని, నేడు కాంగ్రెస్ పాలకులు అధోగతి పాలు చేస్తున్నారని, మళ్లీ కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ చిరా పంకజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, మాజీ ఆర్.ఓ మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్, మందడి



సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లగొండ,మండల పార్టీ అధ్యక్షులు, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగొని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, నాయకులు బక్క పిచ్చయ్య, కరీం పాషా, నార బోయిన బిక్షం, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న,రావుల శ్రీనివాస్ రెడ్డి,మారగోని గణేష్, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, రంజిత్,వనపర్తి జ్యోతి, కొండ్ర స్వరూప, కంచర్ల విజయ రెడ్డి, కందుల లక్ష్మయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, ఊట్కూరు సందీప్ రెడ్డి, పేర్ల అశోక్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, అన్వర్ పాషా, షరీఫ్ కంకణాల వెంకటరెడ్డి వీరమల్ల భాస్కర్ కొండూరు ప్రవీణ్, లతోపాటు పెద్ద ఎత్తున నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాలి : సీఐటీయూ

**నల్లగొండ, జూలై 24 (వార్తా వేదిక సూర్య):** పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా నల్గొండ పట్టణ హమాలీ కూలి రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ నెహ్రూగంజ్ హమాలి యూనియన్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్ల షాపు యజమానుల అసోసియాలతో చర్చలు జరిగి నూతన రేట్లు పెంచే సాంప్రదాయం ఉన్నదని అన్నారు. మే 30 నాటికి అగ్రిమెంట్ గడువు ముగిసిందని చర్చలు సానుకూలంగా జరిపి నూతన రేట్లు పెంచాల్సిన యజమాన్యాలు దాటవేసే ధోరణితో అవలంబిస్తున్నాయని అన్నారు. వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి నష్టపరిహారం లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద



బీమా, 50 సంవత్సరాలు నిండిన అమాలీలకు 9000 రూపాయల కనీస పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తూ హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీలకు సంక్షేమ బోర్డు, ఇండ్లు లేని అమాలి కార్మికులకు భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి హమాలీ కాలనీలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అవురేషు మారయ్య, కార్యదర్శి బొమ్మ కంటి లక్ష్మీపతి, కోశాధికారి కె వీరబాబు, కమిటీ సభ్యులు అంబర్ల అంజయ్య, దూదిమెట్ల వెంకన్న, కారింగు జగదీష్ ,మన్నెం నాగరాజు, లోయపల్లి చంద్రమౌళి, కావలి మురళి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఆగస్టు 6న ఛలో హైదరాబాద్ విద్యాశాఖ కార్యాలయం: పోలే సత్యనారాయణ**

**నల్లగొండ, జూలై 24 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగు బిల్లులు, వేతనాల కొరకు ఈనెల 28వ తేదీ జరిగే కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయాలని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ లు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణంలో పానగల్లు ఉన్నత పాఠశాలలో కార్మికులను కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక, కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక



ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, వేతనాలను ఈ కేబేర్ నుండి మినహాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు,వేతనాలు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్ ను పూర్తిగా ప్రభుత్వమే ఉచితంగా ప్రతి పాఠశాలకు అందించాలని, కొత్త మెనుకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూలై 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని, అదేవిధంగా ఆగస్టు 6న చలో హైదరాబాద్, విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే మహా ధర్నాకు జిల్లా నుండి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దండ పుష్పలత, వేముల ఇందిర, సుక్క సైదమ్మ, ఎల్లమ్మ ఇతరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలోని మూసి పరివాహక ప్రాంత

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక**

**నల్లగొండ,జూలై 24 (వార్తా వేదిక సూర్య):** మూసి ప్రాజెక్టుకు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25 న ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.ప్రస్తుతం మూసీ నదిలోకి 1427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని, ఈ నేపథ్యంలో, రిజర్వాయర్ నీటిమట్టం 645.00 అడుగుల పూర్తి స్థాయికి బదులుగా, 643.00 అడుగుల వద్ద నిర్వహించడానికి గాను రేపు, అనగా జూలై 25న ఉదయం 8:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను ఎత్తి 1260 క్యూసెక్కుల నీటిని మూసి నది లోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవునా ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి



మనుషులను, పశువులను పంపవద్దని కోరారు. ముఖ్యంగా జిల్లాలోని కేతేపల్లి,మాడుగులపల్లి, మిర్యాల గూడ మండలాల్ పరిధిలోని బొప్పారం, కాసనగోడే, చీకటిగూడెం, కొత్తపేట, ఉప్పలపహాడ్, కొప్పోలె,భీమారం,అమంగల్, లక్ష్మీదేవి గూడెం, రావులపెం, రాజపేట, నర్సింహుల్‌గూడ, తక్కెల పాడు, కల్వపల్లి, అలగడప, రాయన్‌పాలెం, ముల్కల్ కల్వ, కేశవాపూర్, తుంటుకుంటవిల్ల, వాడపల్లి, వజీరాబాద్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**నల్లగొండ, జూలై 24 (వార్తా వేదిక సూర్య):** జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయంబివద్ద గురువారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ 104 ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్,ఐఈసీ శింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, గుండ శ్రీధర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, జెడ్సి మాడుగుల మణికంఠ, ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగం రాము,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, ఇమ్మిడి శ్రీనివాస్, సూరయ్య, దారం వెంకన్న, రజని, అనిత తదితరులు పాల్గొన్నారు.






# ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ,జూలై 24 (వార్తా వేదిక సూర్య):** శాలిగౌరారం మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ సంస్థలను జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా 70% లోపు గ్రౌండింగ్ ఉన్న చోట వేగవంతం చేసి 3 రోజుల్లో పురోగతి తీసుకువచ్చేలా చూడాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి గోదాంలో ఉన్న స్టాకును, విక్రయాలను రిజిస్టర్లను, బిల్లులు, రసీదులు పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం తదితర అంశాలపై సమీక్షించారు.

# నేరడగుమ్ము మండలంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**దేవరకొండ, జూలై 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు నేరడగుమ్ము కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ



కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ ఆరకంటి ముత్యాలమ్మ రాములు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కామల బాలయ్య మాజీ సర్పంచ్ పలస వెంకటయ్య నరసింహ కోట్ల వెంకటయ్య కుంటి గొర్ల నాగరాజు సీనియర్ కేతేపల్లి నాగేష్ నాయకులు మకట్లాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్**

**దేవరకొండ,జూలై24(వార్త వేదిక సూర్య):** డిండి మండలం కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్ అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిండి మండలం బి.ఆర్.ఎస్ నాయకులు రాఘవ చారి బి.ఆర్.ఎస్ డిండి పట్టణ అద్యక్షులు గిరమోని శ్రీను పున్నా లింగమయ్య బి ఆర్ ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రషీద్ పట్టణ



అద్యక్షులు గ్రంథం సురేష్ మైనార్టీ నాయకులు పీర్ మొహమ్మద్ అజయ్ భసీద్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

## చన్నంపేట మండల కేంద్రంలో

# కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ, జూలై 24 (వార్త వేదిక సూర్య):** చందంపేట మండలంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి వర్యులు సిరిసిల్ల శాసనసభ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చందంపేట బి ఆర్ ఎస్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి



స్థానంలో నిలిచిన ఘనత కేటీఆర్ ది రాష్ట్రంలో యువతకు స్వయం ఉపాధి కల్పిస్తూ ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్ర ని వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకునేలా చేసిన మాజీ తెలంగాణ ఐటి శాఖ మంత్రివర్యులు జన్మదిన వేడుకలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జార్పుల లోక్య నాయక్ రామావత్ శంకర్ బోయపల్లి శీను సత్యనారాయణ తరి గోవర్ధన్ అందుగుల సైదులు ఇస్లావత్ బాలవర్ధిరాజ్ గోసుల శివ జబ్బు శ్రీశైలం శంకర్ ప్రశాంత్ యాదగిరి అంజి తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలి: జిల్లా కలెక్టర్

**నల్లగొండ,జూలై 24 (వార్తా వేదిక సూర్య):** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్ సి ల లో ప్రసవాల



సంఖ్య పెంచాలని, ముఖ్యంగా సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.







## శ్రీ త్రిలింగేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఓరుగంటి నాగయ్య గౌడ్

**యాదాద్రి భువనగిరి, జూలై 24 (వార్త వేదిక సూర్య):** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామనికి చెందిన శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ గా ఓరుగంటి నాగయ్య గౌడు నియామకమైనట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి ప్రకటించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రాన్ని సోమవారం నాడు నాగయ్య అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులుగా బొమ్మారపు కొండల్ , ఓరుగంటి బాలయ్య గౌడ్, కోట సత్యనారాయణ, లెంకలపల్లి పద్మ,లు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, బొమ్మరపు బాలరాజు, కడపల శేఖర్ ,సంతోష్ ,పాల్గొన్నారు. నూతన చైర్మన్ ఓరుగంటి నాగయ్య గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల

**- టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య**

**తుర్కపల్లి, జూలై 24 (వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో



పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి విన్నవించుటకై మండల తహసిల్దార్ దేశ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసం మూల వేతనం కోసం, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలానికి జీతం చెల్లించడం, సిపిఎస్ రద్దు కోసం, మోడల్ స్కూల్లో నెలకొన్న అనే సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి టి ఎఫ్ సీనియర్ నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న ,శ్రీశైలం ,మధుకర్, మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చిలువేరు మహేష్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి ,సతీష్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**యాదాద్రి భువనగిరి, జూలై 24 (వార్త వేదిక సూర్య):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద పంపిణీ వితరణ దాత ఎల్వి సేన చైర్మన్ ఎల్.వి కుమార్ సహకారంతో గురు వారం నాడు పట్టణంలో నిర్వహించడం జరిగింది. పట్టణ ఐవీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు కుక్కుటకు చంద్ర శేఖర ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్తు శాఖ డీఈ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్తా వెంకటేశ్వర్లు దంపతులు, రాష్ట్ర ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి హాజరయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ అధ్యక్ష కార్యదర్శి సభ్యులు మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఫిర్యాదుతో కూల్చిన షెడ్డు

**- నేతల మద్దతుతో మళ్లీ నిర్మాణం ప్రారంభం**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 24(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అలకాపూర్‌లో గల ప్రసిద్ధ మహాత్మా గాంధీ పార్కులో అనుమతులేమి లేకుండా ఒక షెడ్డు నిర్మించిన విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికుల చెబుతున్నట్లుగా, ఈ నిర్మాణం మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండానే జరగిందని అనుమానం వ్యక్తం




చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ షెడ్డు ఊగిసలాడుతున్నట్టు స్థానికులు గుర్తించి, గురువారం రోజున మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మునిసిపల్ సిబ్బంది వచ్చి శీఘ్రంగా షెడ్డును కూల్చివేశారు. అయితే, ఆశ్చర్యకరంగా, అదే స్థలంలో కొందరు స్థానిక నాయకుల మద్దతుతో మళ్లీ షెడ్డు నిర్మాణాన్ని ప్రారంభించినట్టు సమాచారం. ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆవేదనకు గురిచేసింది. ఇలా గమ్మున్గా ఉండటం వల్ల ఇతర మున్సిపల్ పార్కుల్లో కూడా ఇలాంటి అక్రమాలు పెరిగే అవకాశం ఉంది, అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పార్కులు ప్రజల విశ్రాంతి స్థలాలు కావటంతో, వాటిలో అక్రమ నిర్మాణాలను నిరోధించేందుకు మున్సిపల్ అధికారులు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సును పునరుద్ధరించాలి

**విద్యార్థుల సమయానికి బస్సులు నడిపించాలి**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్, జూలై 24 (వార్త వేదిక సూర్య):** వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సులను పునర్ధరించాలని విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు గురువారం రోజున ఎంజీఎం ఎక్స్ రోడ్ వద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమయానుకూలంగా బస్సులు నడపాలని వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సులను పునరుద్ధరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్రీ బస్సును పథకాన్ని ఎస్ఎఫ్ఐగా స్వాగతిస్తున్నాం నేలపట్ల కుంట్ల గూడెం సింగరాయ చెరువు మందల్లగూడెం తూర్పు గూడెం గ్రామాల నుండి చౌటుప్పల్ వరకు బస్సును నడపాలి, గతంలో చౌటుప్పల్ నుండి వలిగొండ వరకు బస్సులు వస్తున్న, ఇప్పుడు ఆ బస్సులను రావడం లేదు విద్యార్థులకు చదువుకు దూరంగా మారింది విద్యార్థులకు సమయానికి కాకుండా సమయానికి రాకుండా పాఠశాలకు కళాశాలకు వెళ్లడానికి ఆటంకంగా ఉన్నది సమయానుకూలంగా



బస్సులు నడపాలి అదేవిధంగా గతంలో చౌటుప్పల్ నుండి వలిగొండకు బస్సులు ఉన్నాయో ఆ బస్సులను పునర్ధరించాలని, స్థానిక ఎమ్మెల్యే, బస్ డిపో మేనేజర్ గారు స్పందించి వలిగొండ నుండి చౌటుప్పల్ బస్సు పునర్ధరించాలని విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపాలని అదేవిధంగా విద్యార్థుల సంఖ్యలను బస్సుల సంఖ్యలను పెంచాలి పెంచినటువంటి బస్సు పాస్ ఫీజును తగ్గించాలని మహిళలకు ఏ విధంగా అయితే ఫ్రీ ఉందో కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఫ్రీ



సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సులను పునర్ధరించాలని లేకుంటే డిపో ముందు విద్యార్థులు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం డివైఎఫ్ఐ నాయకులు వంశీ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కందటి ఓం సుందర్ రెడ్డి ఇట్టబోయిన శివ కొండే నవీన్ గొర్రె ప్రవీణ్ రెడ్డి గంగాదేవి శేఖర్ కొండే మణికంఠ బోరం శ్రీనివాస్ రెడ్డి గుత్తా మనోహర్ రెడ్డి చీమ కళ్ళ రాజు గంగాదేవి నరసింహ మంద లింగారెడ్డి కొండే మణిశంకర్ పులిపి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా, ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే పోలీసు కేసులు

**- కలెక్టర్ హెచ్చరిక**

**యాదాద్రి భువనగిరి, జూలై 24 (వార్త వేదిక సూర్య):** యూరియా, ఎరువులను కృత్రిమ కొరత సృష్టించిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. గురువారం రోజు బీబీనగర్ లో ఫెర్టిలైజర్ షాప్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏఓతో కలిసి ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు .షాప్ లైసెన్స్ , ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఉన్నాయా లేవా అని పరిశీలించారు. షాప్‌లో రిజిస్టర్ సరిగా మెయింటెన్ చేస్తున్నారు లేరా అని ఆరా తీశారు. రైతులకు ఏ మందులు కొనుగోలు చేస్తున్నారు అని షాప్ యజమాని అడిగి తెలుసుకున్నారు. రైతులు అడిగినవి ఇస్తున్నారా మీరు ఏమైనా డిమాండ్ చేసి ఇస్తున్నారా అని అన్నారు. రైతులకు సరిపోయే యూరియా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా స్టాక్ ను పరిశీలించారు.

**మందులు బయట మెడికల్ షాపులకు రాస్తే డాక్టర్లపై చర్యలు**

బీబీనగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో వైద్య సిబ్బంది అందరూ వచ్చారా లేరా అని ఆరా తీశారు. రోజు ఓపి కి ఎంత మంది



వస్తున్నారు అని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో ప్రతి నెల ఎన్ని డెలివరీ లు అవుతున్నాయి అని అడిగి తెలుసుకొని,డెలివరీల సంఖ్య పెరగాలని అన్నారు.ప్రస్తుతం డెలివరీ కి ఉన్న గర్భిణి మహిళతో ఫోన్ లో మాట్లాడి ప్రతి నెల చెకప్ కి వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

మెడిసిన్ సమయానికి ఇస్తున్నారా , స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రి లోనే చేస్తున్నారా , బయటికి పంపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం సేవలు అందుబాటులో



ఉన్నాయని తెలిపారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులకు మెడిసిన్ అందుబాటులో లేక బయటికి రాశారు అని తీసుకొని వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడి అన్ని మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.అసంపూర్తి పనులతో నిలిచి పోయిన ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించి వెంటనే మిగిలిన పనులను త్వరగా పూర్తిచేయాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు.
త్వరలో నూతన ఆసుపత్రి భవనం ప్రారంభించుకొని ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.



## చెన్నూర్ లోపవన్ అభిమానుల సంబరాలు

**చెన్నూర్, జూలై 24(వార్త వేదిక సూర్య):** చెన్నూర్ స్థానిక శ్రీనివాస థియేటర్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా చెన్నూర్ శ్రీనివాస థియేటర్ లో జనసేన రాష్ట్ర నాయకులు మెగా ఫ్యామిలీ టీం ఇంచార్జ్ & మరియు సినిమా థియేటర్ మేనేజర్ సిద్దూ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్, అభిమానులు పెద్ద ఎత్తున డీజేల తో ర్యాలీ నిర్వహించి థియేటర్ చేరుకొని, టపాసులు కాల్చి అనంతరం పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలఅభిషేకం చేసి జనసేన నినాదలుచేస్తూ, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ, బాలు, ఉదయ్, పవన్, సురేష్, భాస్కర్, మహేందర్, నవీన్, కిరణ్, రమేష్, అరిగేల్ల శ్రీనివాస్, ప్రవీణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకి ఎరువు తయారీపై అవగాహన కార్యక్రమం

**కోరుట్ల, జూలై 24(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు గురువారం రోజున కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి అవగాహన కల్పిస్తూ, ఇంటి




నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్ధాలను వివరిస్తూ డి.ఆర్.సి.సి (డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ సందర్శించిన తరువాత మహిళా సంఘాల సభ్యుల కు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి పొడి చెత్తను డి.ఆర్.సి.సి లో ఏ విధంగా వేరు చేస్తారు. పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి ,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి బీసీ బిల్లుకు వ్యతిరేకం కాదు, మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

**చౌటుప్పల్, జూలై 24 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ బీసీ బిల్లుకు వ్యతిరేకం కాదని, మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప తెలిపారు. చౌటుప్పల్ పట్టణానికి గురువారం వచ్చిన ఆయన ముందుగా పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తో కలిసి సంగప్ప విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించినది బీసీ రిజర్వేషన్ బిల్లు కాదని, అది ముస్లిం రిజర్వేషన్ బిల్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పారని, ముస్లిం మైనార్టీలను 10శాతం కలిపి బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించి తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లు జోడిస్తే రాజ్యాంగం ప్రకారం నిలబడదని, సెక్షన్ 285 ప్రకారం సవరణ చేసి పంపిస్తే బీసీ బిల్లు పాస్ అవుతుందని తెలిపారు.

రాజ్యాంగం ప్రకారం చట్టపరమైన బిల్లు చేయకుండా బీసీ బిల్లును బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 27 మంది బీసీ లను కేంద్ర మంత్రులు చేసి,



మూడు దఫాలుగా బీసీ వ్యక్తి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిని చేసిన చరిత్ర బిజెపి పార్టీదని, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై బిజెపి పార్టీ కొట్లాడుతూనే ఉంటుందని తెలిపారు.

దమ్ముంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిసి ముఖ్యమంత్రిని నిలబెడతామని హామీ ఇయ్యాలని, బీసీల ముసుగులో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీతో దోస్తానీ చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో, జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ధి కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల



డ్రామాలు ఆడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మన్నే ప్రతాపరెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, చినుకుని మల్లేశం, శాగ చంద్రశేఖర్ రెడ్డి, కడారి ఐలయ్య, ఉష్కాగుల నాగరాజు, పబ్బు వంశీ, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, బుడ్డ సురేష్, పబ్బతి శేఖర్, పర్నే శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, ఎర్రగోని మల్లేశం, ఇటికాల దామోదర్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్,జూలై 24 (వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పెట్టాలని పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.

మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కానుగు బాలరాజు, ఆల్మస్ పేట కిష్టయ్య, బాతరాజు యాదయ్య, ఎమ్మెస్ గౌడ్, తొర్పునూరి నరసింహ, కొయ్యడ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# మోరీలలో పేరుకపోయిన మురుగు నీరు
## సతమతమవుతున్న ప్రజలు

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మురుగు నీరు నిలిచి పోయి దుర్వాసన రావటంతో స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి గురి చేస్తుంది. ప్రతి వార్డు పరిధిలో మోరీల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో సాంకేతిక లోపాలతో పనులు సాగుతున్నట్లు కనిపిస్తోంది. ఆర్యవైశ్య భవనం, చెరువు కట్ట( శ్రీకాంత్ ) చౌరస్తా సమీపంలో వైన్స్ ప్రక్కన నివాస గృహాల మధ్య నిర్మించిన మోరీలు ద్వారా మురుగునీరు సజావుగా వెళ్లేటట్టు రూపొందించలేని స్థానికులు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మోరీ ల ములుగు నీరు వెళ్లకపోతే నీరు నిలిచి దోమల వృద్ధికి తోడ్పడునిస్తుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఆర్యవైశ్య భవనం నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు మోరీల ద్వారా వెళ్లేలా చేపట్టిన నిర్మాణాలను, ఇప్పటికే పాత మోరీల కాంక్రీట్‌లో మూసివేయడం వల్ల నీటి ప్రవానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలుస్తుంది. ఇప్పటికైనా పట్టణంలోని అన్ని వార్డులలో మోరీలను నిర్మించేటప్పుడు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు. కోరుతున్నారు. .

# కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన బి.ఆర్ఎ.స్ పార్టీ జిల్లా నాయకులు, కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్




డాక్టర్ కోక భిక్షం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు దేవాలయం వద్ద గురువారం నాడు సుమారు వంద మంది భక్తులకు, నిరుపేదలకు గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నేత కల్వకుంట్ల తారక రామారావు సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోక బి. ఆర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోక రేణుక , సభ్యులు మురళి ఉన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భా.జ.పా గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థలలో భాజపా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని జడ్పిటిసి ప్రబారి సోమయ్య గురువారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో భాజపా పార్టీ కార్యాలయంలో ఎన్నికల వర్క్ షాఫ్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెడుతున్న సంక్షేమ పథకాలను




ప్రజలకు వివరించి మండలంలో అన్ని గ్రామాలలో భాజపా జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ. ప్రబారి షేక్ సయ్యద్. జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేముల దశరథ. ఉపాధ్యక్షులు లెల్లాల బాలనర్సయ్య ,గుంటి సతీష్. మండలకార్యదర్శి బండ నర్సింహ్మా కోశాధికారి కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, నల్లపోగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరు బ్రిడ్జి వెడల్పు చేయాలి
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి"ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించిన సామేల్

**మోత్కూరు,జులై 24 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని మోత్కూరు – గుండాల మధ్య బిక్కేరు బ్రిడ్జిని హై లెవల్ బ్రిడ్జిగా 300 మీటర్లతో వాగుపై నిర్మాణానికి ప్రతి పాదనలు కలిసి విన్నవించినట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. గురువారం నాడు ఆయన మోత్కూరు విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఈబ్రిడ్జిని గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి రోడ్డు, భవనాలమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.. తాను బ్రిడ్జిపై ప్రతిపాదనాలు ఇవ్వగానే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# బోగారంలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**రామన్నపేట, జులై 24 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం పరిధిలోని బోగారం గ్రామంలో వివేకానంద విగ్రహం వద్ద గురువారం రామన్నపేట సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చైన్స్



స్నాచింగ్,బెట్టింగ్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ప్రజలు పనుల నిమిత్తం బయ టికి వెళ్లినప్పుడు బంగారం నగలు డబ్బులను భద్ర పరచుకోవాలని,మొబైల్ ద్వారా ఫేక్ ఐడీలతో లింకులు వచ్చినట్టయితే ఎవరు కూడా ఓపెన్ చేయకూడదని, మొబైల్లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని, పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మెడలో ఉండే నగలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లయితే వెంటనే 100కు సమాచారాన్ని అందజేయాలని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఎవరైనా తీసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలకు గ్రామాలలో ఎవరు పాల్పడవద్దని వారు ప్రజలకు తెలియజేశారు.

# పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి
## - ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ.

**నారాయణపురం, జులై 24 (వార్త వేదిక సూర్య):** పాఠశాలలు,ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అద్వర్యంలో మండల తహశీల్దార్ ద్వారా మన సమస్యల పైన ముఖ్య మంత్రి అందచేయడంలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మమత గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మునగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు,ఉపాధ్యాయుల ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ముందు



ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.వంశీకృష్ణ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు టీ. పవన్ కుమార్, టిఎస్ యూటిఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్. బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యసాధనే కాంప్లెక్స్ మీటింగ్ లక్ష్యం...
## ముష్టిపల్లి కాంప్లెక్స్ జిహెచ్ఎం మునగాల శ్రీనివాస్ రావు

**నాంపల్లి, జులై 24 (వార్తావేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధనలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని అందుకు కాంప్లెక్స్ మీటింగులు దోహదపడతాయని ముష్టిపల్లి జిహెచ్ఎం మునగాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని జడ్పీ హైస్కూల్ ముష్టి పెల్లిలో ప్రారంభించి మాట్లాడినారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందినప్పుడే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం ఏర్పడి విద్యార్థుల సంఖ్య తప్పక పెరుగుతుందని అందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలు బోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు కాంప్లెక్స్ మీటింగ్లలో అప్డేట్ కావాలని మరియు



టెక్నాలజీని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ముష్టి పెల్లి కాంప్లెక్స్ పరిధిలో మొదటి రోజు 50% ఉపాధ్యాయులు హాజరుకాక మరుసటి రోజు 50% హాజరుకానున్నట్లు తెలిపారు. కాంప్లెక్స్ మీటింగ్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు భోజన వసతి కల్పించడం పట్ల పలువు ఉపాధ్యాయులు జిహెచ్ఎం మునగాల శ్రీనివాస్ రావును అభినందించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్స్ శ్రీధర్ రెడ్డి, సతీష్ కుమార్, ఆర్పీలు బాలాజీ , రెస్పా జ్యోతి, సిఆర్పి ఈదయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేటీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు
## మండల శాఖ అధ్యక్షులు నర్రి నర్సింహ్మా

**సంస్థాన్ నారాయణపురం,జులై 24 (వార్త వేదిక సూర్య):** మండలంలోని స్థానిక చౌరస్తాలో కేకు కట్ చేసి మండల శాఖ అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం ఆహ్వానిశలు పనిచేసే వ్యక్తి కేటీఆర్ తెలంగాణను ఐటీ రంగంలో నిరుద్యోగుల పక్షాన నిలబడి ఎంతోమందికి ఉపాధి కల్పించిన మహానేత కేటీఆర్ భవిష్యత్తులో ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదిగి తెలంగాణను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని ఆయన జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు విద్యార్థి




యువజన సంఘాల నాయకుడు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# ఘనంగా మాజీ మంత్రి కె.టి..ఆర్. జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.ఆర్. జన్మదిన వేడుకలు గురువారం మోత్కూరులో శ్రీకాంత్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, బి.ఆర్.ఎస్.పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మంచే గోవర్ధన్, దాసరి తిరుమలేష్, డబ్బేటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, గుంటి దేవా, సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామా పద్మా రెడ్డి, %అ% సామాజిక సేవకులు, కోక బిక్షం , బి.ఆర్.ఎస్.వి. మండల అధ్యక్షులు గనగాని రాజేష్ , పట్టణ అధ్యక్షులు జంగ శివ, వార్డు అధ్యక్షులు అన్నం దాసు విద్యాసాగర్ బోడ శ్రీను, చేతరాశి వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్లు కొండబోయిన మత్స్య గిరి, దాసరి నవీన్ కుమార్ , స్థానిక నాయకులు బందెల శ్రీను, అన్నం దాసు మత్స్య గిరి, కల్వల శోభన్ బాబు బుర్ర వెంకన్న, బోడ భాస్కర్, నర్సింగరావు, మన్నే నర్సింహ్మ ,రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ఫిరోజ్ ఖురేసి మరణం తీరనిలోటు
## - సీనియర్ జర్నలిస్ట్ జీడిమడ్ల యాదయ్య

**సంస్థాన్ నారాయణపురం, జులై 24 (వార్త వేదిక సూర్య):** మోహమ్మద్ ఫిరోజ్ ఖురేషీ గురువారం ఉదయం మరణించారు సందర్భంగా సీనియర్ జర్నలిస్టు జీడిమెట్ల యాదయ్య పరామర్శించిన సందర్భంగా మృతదేహానికి పూలమాలతో వేసి ఫిరోజ్ ఖురేసీ మన నుండి దూరమైన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. వారి జనాజా నమాజ్ శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం మస్జిద్-ఎ-మహబూబియాలో ఆ తర్వాత అంతిమ సంస్కారం ఉంటుంది. అన్నారు. అందరూ హాజరై, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించమని కోరారు.



# వాహనాల తనిఖీ

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద గురువారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా సి.ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి వాహనాదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం



నడపకూడదని, వాహనం నడిపే వాహనాలు నడిచే ప్రతి వాహనాదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాల లో తనిఖీ లో భాగంగా ద్విచక్ర వాహనాలను, కార్లను తనిఖీ ముమ్మరంగా చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలను ప్రతి ఒక్కరూ కాపాడాలి : సి.ఐ.

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** పకృతి పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోత్కూరు వెంకటేశ్వర్లు ఎస్సై కొంపెల్లి సతీష్‌లు అన్నారు. గురువారం నాడు ఆ పాఠశాలను గ్రీన్ ఇండియా




నిర్వహించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్నం ప్రకృతిపట్ల బాధ్యత పెంచే ప్రతి కార్యక్రమం లో భాగస్వామి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మన్ మల్లింపాటి శ్రీధర్, డైరెక్టర్ విజయ, ఏజిఎం రెహమాన్ కోఆర్డినేటర్స్ అలీ, తులసి ,మహాలక్ష్మి, ప్రిన్సిపల్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మోత్కూరుకు ఎమ్మెల్యే రాక...

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఈ నెల 25 న స్థానిక మీనాక్షి ఫంక్షన్ హాల్ జరుగుతుందని... ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.



# నేతన్న భరోసా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, జులై 24 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో నేతన్న భరోసా పథకానికి సంబంధించిన దరఖాస్తులను జిల్లా చేనేత జౌళి శాఖ డివో లలిత గురువారం స్వీకరించారు. ప్రతి కార్మికుడు ఏ ఫారం బి ఫారం నింపి ఇవ్వాలని, ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ పుస్తకం జత చేయాలని సూచించారు. నేత న్న లకు ఉపయోగపడే ఈ పథకాన్ని అర్హులైన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేడు 616 మంది కార్మికుల ద్వారా దరఖాస్తులు తీసుకున్నామని, ఈ నెలాఖరు వరకు దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు.



# రుణమాఫీ లిస్ట్‌లో పేరు ఉన్నా... బ్యాంకులో జమా సున్నా..

**మోత్కూరు, జులై 24 (వార్త వేదిక సూర్య):** రుణమాఫీ లిస్ట్‌లో తన పేరు ఉన్నప్పటికీ బ్యాంకులో డబ్బులు జమ కాలేదని మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన గ్రామ నివాసి ఫైళ్ల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తాను 2018 సం..లో...తనకు ఉన్నా 2ఎకరాల వ్యవసాయ భూమిపై పాస్ బుక్ పెట్టి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో క్రాఫ్ లోన్ 82,000 వేల రూపాయలు తీసుకున్నానని... గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ మంజూరు చేసిన లిస్టులో తన పేరు ఉందని.. డబ్బులు మాత్రం బ్యాంకు లో జమ కాలేదన్నారు. ఇదే విషయంపై ఆ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అడిగితే ఎఫ్.ఎస్.సి.ఈ. కోడ్ మారినందున మళ్లీ రిటర్న్ అయిపోయిందని చెబుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా మంజూరైన రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**